19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 26 జులై 2025 పేజీలు : 8

## మౌలిక భద్రతతోనే వ్యాపార అభివృద్ధి



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 25:** మౌలిక భద్రతతోనే వ్యాపార అభివృద్ధి సాధ్యమని మెట్ పల్లి డిఎస్పీ రాములు అన్నారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని స్వర్ణకర సంఘం స్థానిక వ్యాపారులతో కలిసి, మెట్ పల్లి డిఎస్పీ రాములు అధ్యక్షతన కోరుట్ల సిఐ సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవి సమన్వయంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల సూర్యాపేటలో చోటుచేసుకున్న జ్యువలరీ దుకాణ దొంగతనాల నేపథ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కోరుట్లలోని స్వర్ణకర వ్యాపారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. షాప్‌లలో సీసీ కెమెరాలు అలారమ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, రాత్రివేళ భద్రతను పటిష్టంగా నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులపై దృష్టి పెట్టాలని,పోలీస్ శాఖతో నిరంతర సంభాషణలో ఉండాలన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ రాములు మాట్లాడుతూ భద్రతను మెరుగుపరచడం ద్వారా వ్యాపారాలు సురక్షితంగా నడవడమే కాకుండా, ప్రజల్లో నమ్మకం పెరుగుతుందన్నారు. అందరూ కలిసి పోలీసులకు సహకరిస్తే పట్టణం మరింత భద్రమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార సంఘ నాయకులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- **రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ**
- **రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 25:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మపురిలోని ఎస్.ఆర్ఆర్ గార్డెన్ లో ధర్మపురి నియోజకవర్గానికి సంబంధించి మంజూరైన 5,630 కొత్త తెల్ల రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృడ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నదని అన్నారు. రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. 10 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల కల ఈ రోజు నెరవేరిందని , రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ -2లో



### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో
## శ్రావణమాస ఆరంభోత్సవ వేడుకలు

**చురకలు ప్రగతి కరీంనగర్ జూలై 25 :** శ్రావణమాసం అనగానే పండుగ వాతావరణం వ్యాపిస్తుందని మరియు ఈ మాసం అత్యంత పవిత్రమైనదిగా హిందు వులు భావిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కొత్తప ల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో శ్రావణమాస ఆరంభోత్సవం సంద ర్భంగా ఏర్పాటు చేసినటువంటి శ్రావణ మహెూత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణం లో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను అట్టహాసంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ శ్రావణమాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసమని మరియు మా సంలో అనేక రకాలైన పూజలు నిర్వహి స్తారని ముఖ్యంగా మహిళలు సౌభాగ్యం కోసం అనేక వ్రతాలు ఆచరిస్తారని తెలిపారు.తెలుగు సంవత్సరంలోని ఐదో మాసంగా పరిగణించబడుతున్నటువంటి శ్రావణమాసంలో విశిష్టంగా నాగుల పంచమి, రాఖీ పౌర్ణమి మరియు శ్రీకృష్ణా ష్టమి -2లో

## విద్యార్థుల మెరుగైన బోధన అందించాలి





- **మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి**
- **జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 25:** విద్యార్థుల మెరుగైన బోధన అందించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాలను శు క్రవారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, పారిశు ద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించడమే కాకుండా, బోర్డుపై రాయించి వారి బోధన స్థాయిని అంచనా వేశారు. అనంతరం పాఠశాల కిచెన్‌ను పరిశీలించి, వంటగదిలో శుభ్రత, ఆహార నాణ్యతపై దృష్టి సారించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్ర కారం భోజనం అం దుతున్నదా అనే విష యాన్ని సిబ్బందిని ప్రశ్నిస్తూ తెలుసుకు న్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యత ప్రమా ణాలు ఖచ్చితంగా -2లో

### అర్ధరాత్రి సమయంలో
## నిఘా మరింత పటిష్టం

- **ఎస్పీ అశోక్‌కుమార్**
- **అర్ధరాత్రి సమయంలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 25:** శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలో భద్రత భావాన్ని పెంపొందించడం జిల్లా పోలీసుల లక్ష్యమని, రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియం త్రించవచ్చన్నారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను తనిఖీ చేయడం తో పాటు వారి వేలిముద్రలను సేకరిం చి, గత నేర చరిత్ర గల నిందితులతో సరిపోల్చడం జరుగుతోందన్నారు. అనుమానాస్పద, అక్రమ కార్యకలాపా లను అడ్డుకునే -2లో

# ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**-లలితామాత ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు**



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 25 :** శ్రావమాసం మొదటి శుక్రవారం సందర్భంగా భక్తులు ఆలయాలకు పోటెత్తారు.జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితామాత ఆలయంలో శుక్రవారం పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి పూజలు చేసి ఒడిబియ్యం సమర్పించారు.శ్రీ లలితామాత ఆలయంలో ఎక్కడ లేని విధంగా 108 శ్రీ చక్రాలు ప్రతిష్టించగా ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసాహస్ర నామ పారాయణం చేసి శ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో, చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు. జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం పాడ్యమి పర్వదినం పురస్కరించుకొని, అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, చీరను ఆలయ పూజారి ఆశీర్వచన ములతో సత్కరించారు.ఈ కార్యక్రమ ములో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, పాంపట్టి రవీందర్, మార కైలాసం, రాజేశం, రమేష్ రెడ్డి, ప్రభాకర్, ఉటూరి కళ్యాణి, అర్చన, పాంపట్టి సులోచన, మహేందర్, రాజేష్, వడ్లగట్ల రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోద్నాల శ్రీనివాస్, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, సంధ్య, జయ శ్రీ, అన్నపూర్ణ, తార, సుజాత, రమాదేవి, పుష్ప లత, లక్ష్మి, దితదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 25 :** జగిత్యాల పట్టణంలోని 8వ వార్డు గణేష్ నగర్, నర్సింగాపూర్ రోడ్డు కాలనీవాసులు శుక్రవారం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా 8వ వార్డు గణేష్ నగర్, నర్సింగాపూర్ రోడ్డులో డ్రైనేజీ, సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేయగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 8వ వార్డు గణేష్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల భవనాల నిర్మాణం పూర్తయ్యేది ఎప్పుడో...

**-రెండేళ్లయిన పూర్తికాని వైనం**
**-ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూలై 25 :** ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోకపోవడంతో విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకంగా మారాయి. మెట్ పల్లి పట్టణంలోని చావిడి ప్రాంతంలో బాలికల ఉన్నత, ఉర్దూ మీడియం పాఠశాలల భవనాలు తొలగించి రెండేళ్లకుపైగా గడిచినా నూతన భవన నిర్మాణ పనులు ఇప్పటికీ పూర్తి కాలేదు.గత నెల 12 నుంచి బడులు తెరచుకోగా గదులు అందుబాటులో లేక విద్యార్థులు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. 6 నుంచి 10వ తరగతి వరకు పిల్లలు ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల భవనాలను పూర్తిగా తొలగించారు.గత విద్యాసంవత్సరంలో పది పరీక్షల్లో 96 శాతం ఫలితాలు సాధించారు. బాలికల ఉన్నత పాఠశాలలో గతంలో 252 మంది విద్యార్థులు చదువుకున్నారు. పదో తరగతిలో 92 శాతం ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలిచారు. కానీ సొంత భవనం లేకపోవడంతో ఇప్పుడు ఆ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

**నిధులు మంజూరైన పనులు పూర్తి కాలేదు..**

రెండు పాఠశాలలకు మన బస్తీ-మనబడి పథకం కింద ప్రభుత్వం నూతన భవనాల నిర్మాణానికి రూ.75 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది. 2022 డిసెంబరులో భూమిపూజ చేసి కొన్ని నెలల పాటు పనులు కొనసాగాయి.బిల్లులు రాకపోవడంతో గుత్తేదారు పనులను మధ్యలోనే నిలిపివేశారు. ఉన్న గదులను తొలగించి.. భవనం స్లాబ్ వేసి వదిలేశారు. పాఠశాలకు సంబంధించిన రెండు గదులు, బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఒక గదిలో విద్యార్థులకు మొన్నటి వరకు విద్యాబోధన చేశారు. ఆయా బడుల్లో 8 తరగతి గదులు, 2 డైనింగ్ హాల్, మూత్రశాలలు నిర్మించాల్సి ఉంది. భవన నిర్మాణం పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఇరుకు గదులలో ఇబ్బందులు పడుతూ చదువుకున్న సాగిస్తున్నారు. ఇప్పటికైనా భవన నిర్మాణం పూర్తి చేసి విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు టీషర్టులు పంపిణీ



**చురకలు విలేకరి, ఎండపల్లి, జులై 25 :** ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు టీ షర్టులు, టై, బెల్టులను కొండాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యుడు,రాష్ట్ర ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గురువా రెడ్డి, పిసిసి మెంబర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ డి.రాజిరెడ్డి దాతల సహాయంతో విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చుక్క మల్లికార్జున్, ఎంఈఓ రామచంద్రం, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్లు వెంకటస్వామి, కుమారస్వామి, మన్నె జితేందర్, శ్రీనివాస్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రణీత, లావణ్య,సత్తయ్య, కిషోర్, రవీందర్ పాల్గొన్నారు.

## వృద్ధుల సంరక్షణకు ఆర్డీవో ఆదేశాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 25 :** కొడుకులు,కోడళ్లు తమను పోషించక పోగా,తమ పేరు మీద పట్టా ఉన్న 10 ఎకరాల భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని , ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని సారంగపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన వృద్ధ తల్లిదండ్రులు కస్తూరి రాజం ,యశోదలు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ సాయంతో ఆర్డీవో మధుసూదన్‌కు ఫిర్యాదు చేశారు.ఈమేరకు కొడుకులు నాగరాజు,వెంకటరమణలు ప్రతి నెల తల్లిదండ్రుల పోషణకు చెరి రూ.3 వేలు ఇవ్వాలని,ఆ తల్లిదండ్రులకు తమ స్వగృహంలోనే నివసించుటకు, కుమారుల నుంచి తగు రక్షణ కల్పించాలని సారంగపూర్ పోలీసు స్టేషన్ ఎస్.ఐ.కి ,తహసీల్దార్‌లకు ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు.ఆ వృద్ధ తల్లిదండ్రుల వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కౌన్సెలింగ్ అధికారి పి.సి. హన్మంత రెడ్డి ,ప్రతినిధులు వెల్గుల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్,వేముల దేవరాజం, తదితరులున్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై, 25 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల బిజెపి అధ్యక్షులు గోపతి జనార్ధన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం వెల్గటూర్ లో జరిగింది.ఈ సమావేశం లో జిల్లా అధికార ప్రతినిధి, స్థానిక ఎన్నికల జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి శ్రీనివాస్,మద్దిపల్లి సత్యంలు పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థలఎన్నికల సమరంలో ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగిరేలా నాయకులు కార్యకర్తలు, సమన్వయంతో పనిచేయా లని మండల బిజెపి నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. త్వరలో స్థానిక ఎన్నికల నగారామోగే అవకాశంఉన్నందు న రిజర్వేషన్ల వారీగా గ్రామ గ్రామాన బిజెపి శ్రేణులు అంతా స్థానిక సమరానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గత ఏడాది న్నర కాలంగా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు లేనందున ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. దీనితోపల్లెల్లోపారిశుధ్యం పడకేసిందని అభివృద్ధికుంటుపడిందని విమర్శించారు.ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ అండగా ఉంటూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలుపెరుగని పోరాటం చేస్తుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో గడపగడపకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లి ఎన్నికల్లో విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చా రు. రాజ్యాంగానికి తూట్లు పొడి చిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షించాలంటూ ఊరూరా తిరగ డం దొంగే దొంగ అన్నచందంగా వ్యవహరి స్తుందన్నారు.బీహార్ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరిట బోగస్ ఓట్లు రద్దు చేసి అసలైన ప్రజాస్వామ్యన్ని నిర్మించాలని ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ అడ్డు పడి ప్రజా స్వామ్య విలువను కాలరాయాలని చూస్తోందని ఆరోపించారు.మహిళకు ఉచితబస్ ప్రయాణం తో ఆర్టీసీ లాభాల బాటలో పయని స్తుందని మంత్రులు చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తోందని అలాంటప్పుడు పురుషులకు కూడా ఉచిత బస్ ప్రయాణం, రాష్ట్ర ప్రజలందరికీ ఉచిత కరెంట్ ఇస్తే బంగారు తెలంగాణ అయ్యే అవకాశం ఉంటుందికదా అంటూ ఎద్దేవా చేశారు.ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, పోగుల గుండయ్య, పారువెల్లి జీవన్రావు,దొనకొండ నరేష్, స్థానిక నాయకులు సంగ వెంకటగిరి, ముని మడుగుల భూమేష్, జక్కుల మహేశ్, బీసవేని హరీశ్, వనపర్తి శంకరయ్య, కునారపు సతీశ్, తిరుపతి,సుమన్, చక్రపాణి,మహేశ్,రాజమౌళి, కిషన్, సతీశ్, తిరుపతి,జితేందర్, రవి,శివన్న, శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా**

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూలై 25 :** ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రమాదాలకు గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా కోరారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ వచ్చే వారం రోజులపాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారని, అందువల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం



ఉందన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్పితే బయటకు వెళ్ళకూడదని కోరారు. వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్సఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు. అదే విధంగా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ హఫీజ్ షాహిద్ హుస్సేన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు

# ఇబ్రహింపట్నం సహకార సంఘంలో విక్రయాలు ఆపాలి

**-పురుగు మందులు విక్రయాలు నిలిపివేస్తూ వ్యవసాయ శాఖ ఉత్తర్వులు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (25) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని ఇబ్రహింపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పురుగు మందులు విక్రయాలు అపాలని శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ నిలిపివేస్తూ వ్యవసాయ శాఖ



ఉత్తర్వులు జారిచేశారు. ఈసందర్భంగా సహకారసంఘం విక్రయకేంద్రం లో అదికారులు తనిఖీ చేసి,ఎరువులు , పురుగుమందుల విక్రయాలకు సంబంధించి రికార్డులను రసీదులను పరిశీలించారు.రైతులకు సాగు చేస్తున్న విస్తీర్ణాన్ని బట్టి మాత్రమే ప్రస్తుత అవసరానికి తగ్గట్టుగా యూరియా విక్రయించాలని,సీజన్కి సరిపడా యురియాని విక్రయించకూడదని పురుగుమందులు మరియు కలుపు మందుల విక్రాలకు సంబంధించి రికార్డు మైంటైన్ చేయకపోవడం వలన తాత్కాలికంగా 21 రోజులపాటు పురుగుమందూలకి విక్రయాలు చేపట్టకుండా ఉత్తర్వులు (స్టాప్ సేల్ నోటీస్) జారీ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎఓ మాట్లాడుతూ రైతులు యూరియా అవసరం మేరకే కొనుగులు చేసి కృత్రిమ కోరత సృష్టించకుండా సహకరించాలన్నారు.

# ఓబిసి భాగ్య దారి న్యాయ సమ్మేళనలో శ్రీమాన్ తాడూరి

**-ఢిల్లీ ఓబీసీ సమ్మేళనంలో పెద్దపల్లి కాంగ్రెస్ శ్రేణులు**

**చురకలు విలేఖరి,పెద్దపల్లి, జూలై, 25 :** ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భాగ్య దారి న్యాయ సమ్మేళన్ ఓ బి సి కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు శుక్రవారం కొత్త ఢిల్లీలో జరిగిన ఓబీసీ సమ్మేళనంలో పెద్దపల్లి ఓబీసీ నాయకులు తాదూరి శ్రీమన్నారాయణ నేతృత్వంలో పలువురు ఓబీసీ నాయకులు ఢిల్లీకి తరలి వెళ్లారు. జితినే జితినే భాగ్య దారి ఉత్తునే ఉత్తునే ఇషా దారి అంటూ రాహుల్ గాంధీ నేతృత్వంలో సాగిన ఓబీసీ సమ్మేళనం విజయవంతమైంది దేశవ్యాప్తంగా 50 శాతం రిజర్వేషన్ సీలింగ్ ఎత్తి వేసేదాకా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమాలు నడిపించడం జరుగుతుందని శ్రీమన్నారాయణ పేర్కొన్నారు రాహుల్ గాంధీ సూచనల మేరకు ప్రైవేట్ విద్యా సంస్థలలో ఓబీసీలకు రిజర్వేషన్ వర్తింప చేసేలా కార్యచరణను రూపొందించు చున్నట్లు శ్రీమన్నారాయణ తెలిపారు ఈ ఓబీసీ సమ్మేళనంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి




పొన్నం ప్రభాకర్ తో పాటు జిల్లా ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్ మక్కానిషింగ్ రాజ్ ఠాకూర్ లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలు ఎన్నికలపై యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (25) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఇబ్రహీంపట్నం మండల యుత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశంకు ముఖ్య అతిథి గా యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అమ్ముల రాహుల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి కీలకమని,స్థానిక ఎన్నికల్లో యూత్ నాయకులు పోటీ చేసే విధంగా 20 శాతం కేటాయించే విధంగా నియోజకవర్గ నాయకులతో సంప్రదింపులు జరుపుతామన్నారు.అనతరంనియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరే వేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్కి సముచిత స్థానం కల్పించాలని కోరారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు పోటీ చేసే విధంగా 20 శాతం సీట్లు యువజన కాంగ్రెస్ వచ్చే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అలానే పి సి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం ఇచ్చిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ యువజన కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ,జడ్పీటీసీ,కౌన్సిలర్లుగా పోటీ చేసే అవకాశం కోరుట్ల నియోజకవర్గం లో కల్పించాలని కోరారు.ఈకార్యక్రమంలో జనరల్ సెక్రటరీసాయి,ఇబ్రహీం పట్నం మండల అధ్యక్షులు నల్లూరి సాగర్,ఉపాధ్యక్షులు అబ్బా రాహుల్ , యువజన కాంగ్రెస్ నాయకులు కనుక దినేష్, బర్మాం మనోజ్ పాల్గొన్నారు.

# బిటెక్ విద్యార్థికి ల్యాప్ టాప్ అందించిన మంత్రి



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 25 :** ధర్మపురి పట్టణానికి చెందిన బిటెక్ విద్యార్థి సందరికారి సుముక్ కు ఎస్సీ కార్పొరేషన్ నుండి మంజూరైన ల్యాప్ టాప్ ను శుక్రవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి పట్టణంలోని వారి క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులు, నాయకులతో కలిసి సుముక్ కు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ విద్యారంగంలో ముందడుగు వేస్తున్న ఎస్సీ విద్యార్థులకు అవసరమైన సాంకేతిక సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంలో మొక్కలు నాటండి - పర్యావరణాన్ని పరిరక్షించండి

**-రక్తదానం చేయండి - ప్రాణాలను కాపాడండి టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా**

**చురకలు విలేఖరి,సిరిసిల్ల, జూలై, 24 :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడు హరితహారం కార్యక్రమంలో



భాగంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున లాయక్ పాషా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు పట్టణంలోని బింగి మహేష్ కళ్యాణ్ మండపం వద్ద మొక్కలు నాటారు. జన్మదిన వేడుకలు భాగంగా భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అంతకుముందు భారీ గజమాలలతో లాయక్ పాషాను ఘనంగా సన్మానించారు. అనంతరం వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు, ఫలాలు, బ్రెడ్ అందజేశారు . ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ సామాజిక బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని సూచించారు. రక్తదానం చేయడం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడడం గొప్ప అవకాశం గా, సామాజిక దృక్పధంగా భావించాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాలుష్యాన్ని నివారించాల్సిన సామాజిక బాధ్యతను నెరవేర్చాలన్నారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు తాహార్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఆయచితుల జితేందర్ రావు, టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, కార్యదర్శులు కొత్వాల్ శ్రీనివాస్, మహమ్మద్ రియాజ్, గంగాధర్, ఫహద్ పాషా ముషయిద్, జునైద్, ఇమ్రాన్ లతోపాటు కార్యవర్గం, సభ్యులు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**-మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 25 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలంలోని చల్ గల్,మోరపల్లి,బాలపెల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కె.సి.ఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ ప్రజల్లోకి వెళ్లి ప్రజల మద్దతూ కోరాలని సూచించారు.గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఎక్కడిక్కడ ఎండ గట్టాలన్నారు.రానున్న స్థానిక ఎన్నికలలో మెజార్టీ జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఆనంద్ రావు, పిఏసిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ ఏఎం సి వైస్ చైర్మన్ ఆసిఫ్, నాయకులు కమలాకర్ రావు, ఎల్లా రాజన్న, నలువల తిరుపతి, గంగారావు, రాజ్ రెడ్డి, మహేష్, ప్రమోద్, మారుతి, లింగారెడ్డి, బాలే చందు, షఫీ, హర్షిత్, ప్రభు, గంగరాజం, మహేష్, పెండం శ్రీనివాస్, ముత్యం గంగాధర్, దర్శన్, గంగరాజం, బాలు శ్రీనివాస్, లింగన్న, పులిశెట్టి శ్రీనివాస్, సురేష్, ముద్దం మల్లేష్ గౌడ్, రాము, పవన్, అశోక్, గంగరాజం, దుబ్బ రాజు, మల్లవ్వ, రాజాగంగు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 25 :** గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయుటీఎస్ కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి ఆనందరావు తెలిపారు. గురువారం కోరుట్లలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ బాయ్స్ అండ్ గర్ల్స్ హై స్కూల్, కేజీబీవీ, మోడల్ స్కూల్లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 పే స్కేల్ అమలు పరచేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. హెల్త్ స్కీమ్ వర్తించేలా ప్రభుత్వం దృష్టిని ఆకర్షించేందుకు కృషి చేస్తామన్నారు. గురుకుల ఉపాధ్యాయుల పని విధానం వేరేలా మారేందుకు శాసన మండలి ఉపాధ్యాయ సభ్యులు శ్రీపాల్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, త్వరలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నదని తెలిపారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస టైమ్ స్కేల్ వర్తించేలా పోరాటం కొనసాగుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ వాజిద్,నవీన్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకట్ సుధీర్, శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు దామోదర్, నరహరి,ఆంజనేయులు,మండల నాయకులు శశాంక్,శేఖర్,యూసుఫ్ అలీ,సైఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్**



**చురకలు విలేకరి, మల్లాపూర్, జులై 25 :** సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయడంతో పాటు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి పరిసరాల్లో వర్షాకాలంలో నీటి నిల్వ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ఎట్టి పరిస్థితుల్లో ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నీటి నిలువలను ఉంచాలని ప్రజలకు సూచించారు. అలాగే గ్రామాల్లోని వైద్య సిబ్బంది ఇంటింటా తిరుగుతూ సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, ఆస్పత్రి పరిసర ప్రాంతంను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. వాహిని, సత్యనారాయణ, రవీందర్, మురళి, శ్రీనివాస్, మోహన్, శ్యామ్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, రాయికల్, జులై 25 :** అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద 80 మంది కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల బీసీ సంక్షేమ శాఖ అధికారి సునీత,సి ఐ సర్వేశ్వర్ లతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం రాయికల్ పట్టణ పద్మశాలీ సంఘం లో రాయికల్ పట్టణ, మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 9లక్షల రూపాయల విలువగల చెక్కులను,షాది ముబారక్ పథకం ద్వారా మంజూరైన 4 లక్షల రూపాయల విలువగల 4 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పట్టణంలో 12.50 లక్షల నిధులతో పటేల్ రోడ్ నుండి వీరాపూర్ రోడ్డు వరకు వాటర్ సప్లై పైప్ లైన్ పనులకు,20 లక్షలతో డివైడర్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మైతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎంపీడీవో చిరంజీవి, మున్సిపల్ మేనేజర్ వెంకటి, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ల సుభాష్ గౌడ్‌కు సన్మానం



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జులై 25 :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్ ఇటీవల జగిత్యాలలో జరిగిన జర్నలిస్టు సంఘం ఎన్నికల్లో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల సర్దార్ సర్వాయి పాపన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్గౌడ్,గొల్లపల్లి రామాగౌడ్ లు అభినందిస్తూ శుక్రవారం మెట్ పల్లి పట్టణంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుగా సుభాష్ గౌడ్ మహేష్ ప్రజా సమస్యలను ఎన్నో వెలిగితీస్తూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని ముందు ముందు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా కొనసాగుతూ సేవలందించాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్ నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్ లు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షులు కట్ల అంజనేయులు గౌడ్, గౌడ సంఘ మాజీ అధ్యక్షులు అలల శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఏదుకొండల గౌడ్ , సుద్దాల కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగతనం కేసులో నిందితునికి రెండేళ్ల జైలుశిక్ష

**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 25 :** ధర్మపురి పట్టణానికి చెందిన షబ్బీర్ అహ్మద్ బేగ్ అనే వ్యక్తి తన ఇంటి ముందు 2024 మే 14న తన ద్విచక్ర వాహనం పార్క్ చేయగా, మరుసటి రోజు పార్క్ చేసి వాహనం కన్పించకపోవడంతో ధర్మపురి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసిన ఎస్ఐలు ఉదయకుమార్, మహేష్ లు సిబ్బంది కలసి దర్యాప్తు చేపట్టారు. దొంగతనానికి పాల్పడిన ఖమ్మం జిల్లాకు చెందిన గుర్రం కోటేశ్వర్రావును అరెస్టు చేసి కోర్టు హజరుపర్చారు. పిపి రాజేష్ తన వాదనలు విన్పించగా, కోర్టు కానిస్టేబుల్ మహేష్ సాక్ష్యులను ప్రవేశపెట్టారు. కేసును విచారించిన న్యాయమూర్తి ఏగి జానకి నేరం రుజువు కావడంతో శుక్రవారం నిందితుడు గుర్రం కోటేశ్వర్రావుకు రెండేళ్ల జైలుశిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన పిపి రాజేష్, ఎస్ఐలు ఉదయకుమార్, మహేష్, కోర్టు కానిస్టేబుల్ మహేష్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## శ్రీ కోటేశ్వర స్వామి ఆలయ కమిటీ నియామకం



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, జులై 25 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ కోటేశ్వరస్వామి ఆలయానికి నూతన కమిటీ నియామకం జరిగింది. కమిటీ నియామక ఉత్తర్వులను శుక్రవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాం గుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి క్యాంప్ కార్యాలయం లో నూతన కమిటీకి అందజేశారు. ఆలయ నూతన అధ్యక్షులు గా మండలం లోని కిషన్ రావుపేట కు చెందిన పూదరి రమేష్ ను నియమించగా, ధర్మకర్తలుగా వెల్గటూర్ కు చెందిన గుమ్ముల వెంకటేష్, ఎండపల్లి మండలం కొత్తపేట కుచెందినగోనెరాజిరెడ్డి, వెల్గటూర్ మండలం కోటిలింగా ల కు చెందినరాపాకరాయకోటు, ముక్కటరావుపేట కు చెందిన బుద్దె రవి, ఎండపల్లి మండలం కు చర్లపల్లెకు చెందిన మేరుగు శ్రీనివాస్, ఎండపల్లి కి చెందిన దేవి లావణ్య లను నియమించా రు.ఈ సందర్భంగా చైర్మన్ గా నియమకమైనరమేష్ మాట్లాడు తూ నాపై నమ్మకంతో కోటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా ఎంపిక చేసిన మంత్రి అడ్లూరి కి, సహకరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు టి, శైలందర్ రెడ్డి, ఎండపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మదీనా మజీద్ కమిటీ అధ్యక్షుడు హాఫీజ్



**చురకలు విలేఖరి, హుజురాబాద్, జూలై, 24 :** మండల్ చెల్పూర్ ఇంద్రానగర్ మదీనా మజీద్ నూతన కార్యవర్గానికి శుక్రవారం రోజు జుమ్మా నమాజు తర్వాత హుజురాబాద్ డివిజన్ మస్జీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అసోసియేట్ అధ్యక్షులు మహమ్మద్ జాకీర్ అధ్యక్షతన జరిగిన నూతన కార్యవర్గానికి రెండు సంవత్సరాల కొరకు ఈరోజు ఇంద్రానగర్ మదీనా మజీద్ నూతన కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మహమ్మద్ హాఫీజ్,అసోసియేట్ అధ్యక్షులు మహమ్మద్ నజీర్ కౌసర్, ఉపాధ్యక్షులు 1 మహమ్మద్ అక్బర్ మహమ్మద్ అష్రఫ్ మహమ్మద్ జాకీర్,జనరల్ సెక్రటరీ మహమ్మద్ రుస్తం జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ చాంద్ భాయ్,కోశాధికారి మహమ్మద్ వహీద్,కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అఫ్రోఖాన్ మహమ్మద్ అక్రం మహమ్మద్ ఇమామ్ మొహమ్మద్ మహమ్మద్ హమీద్ అతితరులు నూతన కార్యవర్గానికి ఎన్నికైనారు ఈ సందర్భంగా హుజురాబాద్ డివిజన్ మస్జీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ మదీనా మజీద్ చుట్టూ ప్రహరీ గోడ ముస్లింల కబ్రిస్తాన్ 20 గుంటల స్థలం కొరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ మదీనా మజీద్ తరఫున రిప్రజెంటేషన్ ఇచ్చి స్థలం కొరకు విజ్ఞప్తి చేద్దాం మరియు అభివృద్ధి నిధులు కొరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి ప్రణయ్ బాబుతో పాటు హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డికి కూడా విజ్ఞప్తి చేద్దాం మన సమస్యలు ఎవరు పరిష్కరిస్తారు వారి ద్వారా మన యొక్క సమస్యల పరిష్కారం కొరకు ప్రయత్నం చేద్దామని అలాగే నిరుద్యోగులు ఉన్న మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేద్దాం హుజరాబాద్ డివిజన్లో మసీదులలో పనిచేస్తున్న ఇమామ్ మరియు మో జాన్ నెలవారీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తున్న దానికి సంబంధించిన ప్రతి మజీద్ ఇమామ్ మరియు మౌజాన్లు వారి యొక్క ఆధార్కార్డు పాన్ కార్డు బ్యాంకు పాస్ బుక్ 2 ఫోటోలు ఇన్కమ్ సర్టిఫికెట్ ఏ మస్జిదులో ఇమామ్ మరియు మౌజన్లు పనిచేస్తు న్నారో ఆ మజీద్ కమిటీకి సంబం ధించిన అధ్యక్షుడు ద్వారా ఒక లెటర్ ప్యాడ్ మీద వీరి యొక్క పూర్తి వివరాలు జతపరిచి కరీంనగర్ జిల్లా వాక్ఫబోర్డ్ ఇన్స్పెక్టర్ అందించాలని ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వారందరికీ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముందు రఫీ మహమ్మద యూసుఫ్ మొహమ్మద్ ఫయాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పరమ పవిత్రం శ్రావణమాసం

**-విశేషంగా అమ్మవారికి వ్రతాలు,ఆలయాల్లో భక్తుల పుజలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (25) :**

హిందూ సనాతన ధర్మంలో శ్రావణ మాసానికి ఎంతో విశిష్టత ఉంది. తెలుగుసంవత్సరంలో 12 మాసాలలో 5వ మాసంగా ఉన్నఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు శ్రవణా నక్షత్రంలో సంచరించటం వల్ల ఈ మాసానికి శ్రావణ మాసంగా పేరు వచ్చింది.ఈ మాసం హరిహరులకు శ్రేష్టమైనది.ఈ మాసంలో శ్రీ మహా విష్ణువును పూజిస్తే ఎంతో పుణ్యం లభిస్తుందట.శ్రావణ మాసంలో ప్రతిరోజు చాలా ప్రత్యేకతతో కూడుకున్నదే. శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం కూడా ఇదే.శ్రీకృష్ణుడు పుట్టినది శ్రావణమాసంలోనే కాగా, శ్రీనివాసుని జన్మదినం కూడా ఈమాసంలోనే.. శ్రవణ నక్షత్రానికి అధిపతిగా ఉండే శివుడు ఈ మాసంలో మహావిష్ణువుని పూజిస్తాడని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి.ఈ శ్రావణమాసంలో మంగళ వారానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. శ్రావణ మాసంలో మంగళవారాల్లో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలతో గడుపుతారు. మహిళలు ముఖ్యంగా ఆ మంగళగౌరి వ్రతాలు నిర్వహించుకుంటారు.నూతనంగా వివాహం చేసుకున్న స్త్రీలు, ముత్తైదువలు మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరిస్తే గౌరీ అనుగ్రహం కోసం సౌభాగ్యం కోసం ఆచరిస్తారు. పెళ్లి కానీ పడుచులు కూడా ఈ గౌరీ వ్రతాన్ని ఆచరించడం వల్ల త్వరగా వివాహం జరుగుతుందని యోగ్యుడైన వరుడు లభిస్తాడని భక్తి శ్రద్ధలతో గౌరీ వ్రతాన్ని ఆచరించడం పరిపాటి.శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారాలు ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి.మహా లక్ష్మీ దేవి కటాక్షం ఉంటుందని శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాలు ఆచరిస్తుంటారు.అమ్మవారికి కుంకుమార్చనలు,ఎర్రని పూలు,మల్లెమాలలను సమర్పిస్తే రుణ విముక్తి, లక్ష్మీ కటాక్షం, సౌభాగ్యం సిద్ధిస్తుందని భక్తులు నమ్ముతారు.శ్రావణ మాసంలో వచ్చే పండుగలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. శ్రావణమాసం పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వత్రాన్ని నిర్వహిస్తారు.అమ్మవారికి కుంకుమార్చనలతో పూజలు చేస్తారు.నవ వధువులతో తొలి శ్రావణంలో ఈ వ్రతాన్ని తప్పనిసరిగా ఆచరిస్తారు. అష్టఐశ్వార్యాలు, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారికి ప్రార్థిస్తారు. శ్రావణ శుద్ధ చతుర్థి రోజు నాగ చవితిగా మరుసటి దినము పంచమి నాడు నాగపంచమిగా మరియు గరుడ పంచమి గా విశేషంగా పూజిస్తారు ఈ రోజులలో నాగ పూజ చేయడం వల్ల పుట్టలో పాలు పోయడం వల్ల కాలసర్పయోగ ఫలితాలు మరియు సర్ప దోషాలు తొలగి వైవాహిక దోషాలు తొలగిపోతాయి అదే విధంగా సంతాన ఆటంకాలు తొలగిపోతాయని పవిత్రంగా నాగపూజ చేస్తారు.నాగ పూజలో తెల్లని మల్లెపూలు తెల్లని వస్త్రము తెల్లని అక్షితలు స్వచ్ఛమైన ఆవు పాలు చలిమిడి (బియ్యపు పిండి పాలు బెల్లము లేదా పంచదార తో చేసిన నివేదన) నాగపూజకు శ్రేష్టము. అదే విధంగా శ్రావణ మాసంలో వచ్చే పూర్ణిమని శ్రావణ పూర్ణిమగా జరుపుతారు.రక్షా బంధన్,జంధ్యాల పౌర్ణమి, రాఖీ పౌర్ణమి గా పిలుస్తారు. పౌర్ణమి రోజు ద్విజులందరూ నూతన యజ్ఞోపవీత ధారణ చేసి వైదిక కర్మలు ఆచరించడానికి వేదాధ్యయనం చేసేవారు నూతనంగా ఉపనయన సంస్కారం చేసుకున్న వటులు శ్రావణి కార్యక్రమాన్ని చేయడం మన అశ్వలాయన సూత్రం మరియు ఆపస్తంభ సూత్రం పాటించేవారు నూతన ఉపవీత ధారణ చేసి సప్త ఋషులను ఆరాధన చేయడం విశేష హోమం చేయడం మన సంప్రదాయం.ఈ పౌర్ణమి రోజు హయగ్రీవ జయంతి.హయగ్రీవ ఆరాధన వల్ల సద్విద్య,ఆయువు,ఆరోగ్యాలు వెలసిల్లుతాయి.కావున విద్యార్థులు విశేషించి హయగ్రీవుని పూజించడం శ్రేష్టం. ఆరోజు సంతోషిమాత జయంతి కూడా కావటంతో అమ్మవారిని ఆరాధిస్తారు. శ్రావణ మాసం కృష్ణపక్ష అష్టమి రోజున శ్రీకృష్ణుడు జన్మించాడు కాబట్టి ఆరోజున శ్రీకృష్ణాష్టమిగా నిర్వహిస్తారు. ఆరోజన కృష్ణాష్టమి వ్రతాన్ని ఆచరిస్తే 24 ఏకాదశి వ్రతాలు చేసిన పుణ్యఫలం దక్కుతుందని పురాణాలు చెబుతున్నాయి.ఆరోజున చిన్నారులతో కృష్ణుడి వేషాలు, ఆడపిల్లలు గోపిక వేషాలతో ఉట్టి సంబరాలు నిర్వహించటం ఆనవాయితీ.శ్రావణ మాసం కృష్ణ పక్ష అమావాస్యను పొలాల అమావాస్యగా పిలుస్తారు. సంతానాన్ని కోరుకునే వారు, పిల్లలకు అకాల మృత్యు భయం తొలగిపోవాలనుకున్నవారు ఈ అమావాస్యను నిర్వహిస్తారు.పొలాల అమావాస్యను ప్రస్తుతం అంతా పోలేరు అమావాస్యగా,గ్రామ దేవతైన పోలేరమ్మను అరాధించే రోజుగా నిర్వహిస్తున్నారు.ఈ అమావాస్య రోజు ఎద్దులను అలంకరించడం వాటికి విశేషమైన పూజ చేయడం మన సంప్రదాయం. రైతులు ఎంతో ఆనందంగా తమ ఎద్దులను అలంకరించి కొమ్ములకు రంగులు వేయడం విశేష అలంకరణ చేయడం గమనిస్తుంటాం.అదేవిధంగా రైతులు మాత్రమే కాకుండా అందరూ కూడా వారి గృహాల్లో మట్టితో ఎద్దులను చేసి పూజిస్తారు తరువాత మహిళలు ప్రత్యేకించి వారి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని కడుపు నోము నోచడం మన ప్రాంతీయ ఆచారం. శ్రావణమాసంలో సోమవారం రోజున శివునికి ఆవుపాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, శర్కర వంటి పంచామృతాలతో అభిషేకం చేస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం

**శ్రావణ మాసం ప్రాముఖ్యత:**

ఈ శ్రావణ మాసం అనేది హిందూ క్యాలెండర్లో ఐదవ నెల.ఈ మాసం శివునికి అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది.ఈ నెలలో శివుడిని పూజించడం వలన శుభ ఫలితాలు, ఆశీస్సులు లభిస్తాయని నమ్ముతారు.శ్రావణ సోమవారాలలో చాలామంది శివ భక్తులు శివుని ప్రీతికరంగా యధాశక్తి భిక్షాటన చేస్తే వచ్చిన ధాన్యాన్ని ధనమును శివార్పణం అని ఆ పరమశివునికి సమర్పిస్తారు. ఈ శివ లింగము మృన్మయలింగము అనగా మట్టి తో చేసిన శివలింగమును ఆరాధన చేయడం అభిషేకం చేయడం అత్యంత శ్రేష్టము. ఈ పార్థివలింగాన్ని పూజించడం విశేష ఫలితాన్ని ఇస్తుంది. ఈ అభిషేకములు ఒక్కొక్క ద్రవ్యము ఒక్కొక్క ఫలితాన్ని ఇస్తుంది. శివుని ప్రదోషకాలంలో పూజించడం శ్రేష్టం. శివాలయాల్లో చండీ ప్రదక్షిణం చేయడం శ్రేష్టం.

## మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా దుమాల శ్రీకాంత్ నియామకం




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 25 :** రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా దుమాల శ్రీకాంత్ను నియమిస్తూ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హారి శంకర్ లు నియామక పత్రాన్ని శనివారం ఆయనకు అందజేశారు.దుమాల శ్రీకాంత్ మున్నూరు కాపు సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా రాష్ట్ర సభ్యునిగా వివిధ హోదాలో ఆయన సమర్థవంతంగా సంఘం అభివృద్ధికి పని చేశారు.తనపై నమ్మకంతో రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులుగా భాద్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తంకు,హరిశంకరకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## 'మోదీ కానుక'గా సైకిల్స్ పంపిణీ



**చురకలు విలేఖరి వీణవంక జులై 25 :** 'మోదీ కానుక'గా బండి సంజయ్ జన్మదిన సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సైకిళ్లను పంపిణీ చేశారు.విద్య, వైద్యం విషయంలో ప్రతి ఒకరు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండలం అధ్యక్షులుబత్తిని నరేష్ గౌడ్, సంపత్ రావు, వీరస్వామి, ఉడుత కుమార్ ,భూతద్దలు జాన్ అరవిందు ఓదెలు హరీష్ రెడ్డి సదానందం మహేందర్ సాయి కృష్ణ అనిల్ సిద్దిరాజు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాలు... జోరు అందుకున్న వారి నాట్లు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 25 :** గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వరి నాట్లు జోరందుకున్నాయి. వర్షాకాలం ప్రారంభం నుండి సరైన వర్షాలు కురియకపోవడంతో వరి నాట్లు కాస్త వెనుకకు వేయడం ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా కమాన్ పూర్ మండలంలో అత్యధికంగా రైతులు వారి పంటను వేయడం జరుగుతుంది. ఇప్పటికే తమ వ్యవసాయ బావుల వద్ద వరి నాట్లు వేసుకోవడం జరిగింది. ముఖ్యంగా వర్షాలు కురుస్తున్న వేల పొలాలు దున్నేందుకు ట్రాక్టర్లు దొరకని పరిస్థితి నెలకొంది. చాలా రోజులుగా వర్షాలు లేకపోవడంతో ట్రాక్టర్లకు పని లేక ఇండ్ల వద్దనే ఉండాల్సి వచ్చింది. ప్రస్తుతం వరి నాట్లు జోరందుకోవడంతో మహిళ కూలీలు కూడా దొరికే పరిస్థితి లేకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మగ కూలీలను తీసుకువచ్చి నాట్లు వేయడం జరుగుతుంది. అలాగే కమాన్ పూర్ మండలంలోని గుండారం జలాశయంలోకి ఇప్పుడిప్పుడే వర్షపు నీరు చేరుతుంది. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇప్పటికే వరి నాట్ల జోర్లు అందుకున్నాయి.చాలామంది రైతులు తమ పంట పొలాల్లో పనుల్లో నిమగ్నమయ్యారు.వర్షాలు కురియడం తో రైతన్నల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఇలాగే వర్షాలు కురిస్తే చెరువులు కుంటలు నిండే పరిస్థితి నెలకొంది.

# భక్తులకు అనుగుణంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 25 :** ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వచ్చే భక్తుల రద్దీ అనుగుణంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మపురి పట్టణంలో పూర్తి అయిన పలు అభివృద్ధి పనులు ఆయన ప్రారంభించారు.ఉదయం శ్రావణమాసం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం 12 లక్షల రూపాయల ఎస్డిఎఫ్ నిధుల నిధులతో నిర్మించిన నాగమయ్య దేవాలయాన్ని, మరియు 15 లక్షల వ్యయంతో నిర్మించిన పుట్ట బంగారం మండపాన్ని, ఒక కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన కెఎన్ఆర్ షాపింగ్ కాంప్లెక్స్ను అధికారులు మండల నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు చిలుముల లావణ్య లక్ష్మణ్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, మార్కెట్ వైస్ ఛైర్మన్ సంగా నర్సింహులు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్,ఆలయ ధర్మకర్తలు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 25 :** జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణ 23, 24, 25 వార్డులలో రూ.30 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రతలో జగిత్యాల పట్టణం దేశానికి ఆదర్శంగా ఉండేలా చూడాలన్నారు. జగిత్యాల పట్టణం అభివృద్ధికి కృషి చేస్తానని, 14 జోన్లలో 126 సర్వే నంబర్ లను జోన్ల మార్పు చేయటం జరిగిందన్నారు. అంతకు ముందు ఆయా ప్రాంతాల్లో అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టారని,జగిత్యాల శివారు ప్రాంతాలను పట్టణములో కలపడం వల్ల జగిత్యాల విస్తరించి అభివృద్ధి వేగంగా పెరిగింద న్నారు.తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాలకు అత్యధిక నిధులు మంజూరు అయ్యా యని, జగిత్యాలను ఆదర్శంగా ఉండేలా చేయాల్సిన బాధ్యత అధికారులతో పాటు ప్రజలపై ఉందని, పచ్చదనం పరిశుభ్రత విషయంలో ప్రజల భాగ స్వామ్యం ఉండాలన్నారు. ధరూర్ క్యాంప్లో వాటర్ ట్యాంక్ను ఉపయోగంలోకి తీసుకువచ్చామన్నారు. 220 పడకలతో నూతన ఆసుపత్రి మంజూరైందని త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గిరి నాగభూషణం,గోలి శ్రీనివాస్, పవన్, రాజ్ కుమార్, గుర్రం రాము, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

### శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని

# పోటీ పరీక్షల్లో రాణించాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**
**-8 నుంచి 12వ తరగతి విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఆన్ లైన్ శిక్షణ తరగతుల నిర్వహణ**
**-ఎల్లారెడ్డిపేట మండలం దుమాల లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు ఆన్ అకాడమీ పేరు తో జేఈఈ,నీట్ పరీక్షలకు ఆన్లైన్ కోచింగ్ తరగతులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, జూలై 25 :** విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ విద్యార్థులకు సూచించారు.ఎల్లారెడ్డిపేట మండలం దుమాల లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు ఆన్ అకాడమీ పేరు తో జే.ఈ.ఈ మెయిన్స్, నీట్ పోటీ పరీక్షలకు ఆన్లైన్ కోచింగ్ తరగతులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,విద్యార్థులు ప్రతి రోజూ 2 గంటల పాటు ఆన్ లైన్ కోచింగ్ తరగతుల్లో శిక్షణ తీసుకొని పోటి పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. మనకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు.పిల్లల ఆంగ్ల భాష స్కిల్ పెంచెందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.10వ తరగతి తరువాత విద్యార్థులకు మెడికల్ సైడ్ ఆసక్తి ఉంటే నీట్ శిక్షణ, ఇంజనీరింగ్ ఆసక్తి ఉన్న విద్యార్థులకు జేఈఈ ప్రవేశ పరీక్ష రాసేందుకు అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్ తెలిపారు. గతంలో జిల్లాలోని 13 కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆన్ అకాడమీ పేరు తో నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షలకు శిక్షణ తరగతులను ప్రారంభించి దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రస్తుతం జిల్లాలోని మిగిలిన 26 రెసిడెన్షియల్ పాఠశాలలో శిక్షణ ప్రారంభిస్తున్నామని అన్నారు.ఈ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 8 నుంచి 12వ తరగతులు విద్యార్థుల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగిం చుకుని రెగ్యులర్ అకాడమిక్ తో పాటు అదనంగా నేర్చుకోవాలని,ఈ తరగతుల వల్ల భవిష్యత్తులో పోటీ పరీక్షలకు చాలా ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలలోని వంట గది, డైనింగ్ హాల్, స్టాక్ రూమ్ లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.డబ్ల్యు.ఓ లక్ష్మీరాజం, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### మంత్రి అడ్లూరిని కలిసిన

# టీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 25 :** తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను జగిత్యాల బిఎల్ఎన్ గార్డెన్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ద్యావర సంజీవ రాజు, ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు కాసం శ్రీనివాస్ రెడ్డి, రాగం రమేష్, కోశాధికారి మేన్నేని శ్రీనివాస రావు, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు గోపాటి నరేందర్ రావు, మాకు రాజలింగం, కొప్పుల శ్రీధర్, వేముల కృష్ణ, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్, సభ్యులు మాణిక్యం గంగాధర్, బొల్లం అజయ్ కుమార్, శ్రవణ్ కుమార్, భోగ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు పేదల ఆత్మ గౌరవం



**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 25 :** రేషన్ కార్డు పేదల ఆత్మ గౌరవమని, రాష్ట్ర వ్యాప్తంగా జూలై 25 నుండి ఆగస్టు 10 వరకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.శుక్రవారం స్థానిక బి.ఎల్.ఎన్ గార్డెన్ లో జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 11,415 కొత్త తెల్ల రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.ఇక, కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు తాజాగా అవకాశం కల్పించిందని తెలిపారు. రేషన్ కార్డుల స్థితిని పౌరసరఫరాల శాఖ వెబ్సైట్లో తెలుసుకోవచ్చని, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తెలంగాణ ప్రత్యేకంగా రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రేషన్ కార్డుల పంపిణీ ఆశించిన మేర జరగలేదని ఎక్కువ సంఖ్యలో రేషన్ కార్డు దరఖాస్తులు వచ్చాయని, వీటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి రేషన్ కార్డులు పంపిణీని ప్రభుత్వం మొదలు పెట్టిందన్నారు. జులై 25 నుంచి ఆగస్టు 10 వరకు దాదాపు 15 రోజుల పాటు రేషన్ కార్డులు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జారీ చేసిన ఆదేశాల్ మేరకు ఈ రోజు తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. రేషన్ కార్డులు లేక పథకాలకు దూరంగా ఉన్న వారికి ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయంతో ప్రయోజనాలు దక్కనున్నాయని, ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డీఓ మధు సుధన్, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.